విద్యార్థులపై అమానుషం

- అనకాపల్లి సాయి శక్తి స్కూల్‌లో ఇద్దరిని చావబాదిన ప్రిన్సిపాల్
- విద్యార్థులకు మద్దతుగా సీపీఐ, బాలల సంరక్షణ వేదిక

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి : అధిక ఫీజులు వసూలే లక్ష్యంగా సాగుతున్న కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల ఆగడాలు రోజురోజుకు పెచ్చుమీరిపోతున్నాయి. అనకాపల్లి జిల్లా కేంద్రంలో ఒక ప్రైవేటు పాఠశాలలో ఇద్దరి విద్యార్థులను నిర్వాహకుడు చావచితకబాదిన ఘటన శుక్రవారం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులు, బాలల సంరక్షణ వేదిక కార్యదర్శి గాడి బాలు అందించిన వివరాల ప్రకారం... అనకాపల్లి గాంధీనగర్‌లో ఉన్న సాయి శక్తి స్కూల్లో 9వ తరగతి చదువుతున్న ఎ.సాయిరాజ్, బొబ్బిలి పవన్ కృష్ణ చైతన్యకు వాష్‌రూమ్ విషయమై చిన్న గొడవ జరిగింది. గమనించిన మరొక విద్యార్థి ఆ విషయాన్ని ప్రిన్సిపాల్, స్కూల్ నిర్వాహకుడు అన్నం రాజశేఖర్ దృష్టికి తీసుకువెళ్లాడు. దీంతో విచక్షణ కోల్పోయిన ప్రిన్సిపల్ రాజశేఖర్ ఉదయం 11 గంటలకు తరగతి గదిలో చదువు కుంటున్న ఆ ఇద్దరు విద్యార్థులపై అమానుషంగా స్టీలు స్కేల్‌తో చావచితకబాదాడు. దాంతో ఇద్దరు విద్యార్థులు వీపులపై, చేతులపై స్టీల్ స్కేలు గుర్తులు, ఎర్రగా కందిపోయిన గుర్తులు ఏర్పడ్డాయి. అయినప్పటికీ ఇద్దరు విద్యార్థులు ఆ నొప్పిని భరించి పాఠశాలలోనే ఉన్నారు. సాయంత్రం 6 గంటలకు పాఠశాల నుంచి ఒక టీచర్ విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ చేసి మీ పిల్లలు అల్లరి ఎక్కువగా చేస్తున్నారని, సారు కొట్టారని చెప్పగా తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి జరిగిన సంఘటనపై ఆరా తీశారు. అప్పటికే తీవ్ర గాయాలతో విద్యార్థులు పడుతున్న బాధను చూసి పాఠశాల యాజమాన్యంతో వాగ్వాదానికి దిగారు. గాయాలతో ఉన్న విద్యార్థులను ఆస్పత్రికి తీసుకువెళ్లి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న డీఈవో శనివారం పాఠశాలకు వచ్చి అక్కడి సిబ్బందిని, బాధిత విద్యార్థులను, వారి తల్లిదండ్రులను విచారణ చేశారు. ప్రిన్సిపల్ రాజశేఖర్ అందుబాటులో లేకపోవడంతో స్కూల్ సిబ్బందికి షోకాజ్ నోటీసు జారీ చేశారు. 24 గంటల్లోగా జరిగిన సంఘటనపై వివరణ ఇవ్వాలని అందులో పేర్కొన్నారు. ఇదిలాఉండగా విద్యార్థులకు మద్దతుగా సీపీఐ, బాలల సంరక్షణ వేదిక నిలిచాయి. తక్షణమే ప్రిన్సిపల్ ఇక్కడికి రావాలని డిమాండ్ చేస్తూ ప్రైవేటు పాఠశాలలు అనుసరిస్తున్న విధానాలపై సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు అధ్వర్యంలో స్కూల్ ముందు బైఠాయించి నిరసన తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పట్టణ సీఐ విజయ్ కుమార్ స్కూల్‌కు వెళ్లి విచారణ జరిపారు.

చట్టాలకు... నిబంధనలకు పాతర

విద్యను వ్యాపార వస్తువుగా మార్చేసిన కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు అంతే మిడిమిడి జ్ఞానం ఉన్న బోధనా సిబ్బందితో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నాయి. అధిక ఫీజులు వసూలే లక్ష్యంగా పాఠశాలలను నిర్వహిస్తున్నాయి. విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి పర్యవేక్షణకు పాతరేశారు. నిర్బంధ విద్య పేరుతో విద్యార్థులను కొట్టడం వంటి చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం శిక్షార్హులని స్పష్టంగా ఉన్నప్పటికీ పట్టించుకోకుం డా లేత మెదడులను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తూ గందరగోళంలోకి నెట్టేస్తున్నారు. ర్యాంకుల మోజులో విద్యార్థుల జీవితాలను అంధకారం చేస్తున్నాయి. కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలు చేస్తున్న ఇటువంటి నిర్వాకాలు తరచూ వార్తలకెక్కుతూనే ఉన్నాయి. అయినప్పటికీ ఆయా విద్యా సంస్థల పనితీరు, వ్యవహార శైలిలో మార్పు రాకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

విద్యార్థులను స్టీల్ స్కేలుతో చితకాబాదిన ప్రిన్సిపల్ ను కఠినంగా శిక్షించాలి : సీపీఐ

విశాలాంధ్ర-అనకాపల్లి : స్థానిక సాయి శక్తి విద్యా సంస్థల అధినేత అన్నం రాజశేఖర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి స్కూల్ కి విచారణ చేపట్టడానికి వస్తే. ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి పరారీలో ఉన్నారని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు ఆరోపించారు. దొరబాబు మాట్లాడుతూ సాయిశక్తి విద్యాసంస్థల అధినేత అన్నం రాజశేఖర్ చితకబడిన విద్యార్థుల్లో ఒక విద్యార్థికి చిన్నతనం నుంచి ఆరోగ్యం బాగాలేదని మధ్య మధ్యలో పిట్స్ కూడా వస్తాదని. విద్యార్థి ని ఒత్తిడికి గురి చెయ్యొద్దని తల్లిదండ్రుల పలు మార్లు చెప్పినప్పటికీ చచ్చేలా చావబాదడని. విద్యార్థి పట్ల కర్కశంగా వ్యవహరించిన రాజశేఖర్ పై విద్యాశాఖ అధికారుల చొరవ తీసుకుని , పోలీస్ కేసులు పెట్టాలని అన్నారు.

ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా నడుస్తున్న. సాయి శక్తి విద్యాసంస్థల్లో కనీస సౌకర్యాలు లేవని ఇరుకు గదిలో విద్యార్థుల అనేక ఇబ్బందులు పడుతున్నారని ఎక్కే మెట్లు కూడా సౌకర్యంగా లేవని మొరుగుదొడ్లు, ప్లేగ్రౌండ్ ఎటువంటి వసుతులుకూడా లేవని మండిపడ్డారు. జరిగిన సంఘటనే కాకుండా పళ్ళుమార్లు కూడా విద్యార్థులను కొడుతూ తన కోపాన్ని తీర్చుకుంటూ ఉంటాడని విద్యార్థిలు,విద్యార్థి తల్లిదండ్రులు చెప్పారన్నారు . ఇలాంటి మూర?త్వపు చర్యలు చేస్తున్న రాజశేఖర్ పై తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.జిల్లాలో ఉన్నటువంటి అన్ని విద్యాసంస్థలను విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ చేసి ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా ఉన్న స్కూలుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

నేడు మహాకవి గురజాడ జయంతి

జన్మస్థలం యస్.రాయవరం లో ఏర్పాట్లు

విశాలాంధ్ర-యస్.రాయవరం: దేశమును ప్రేమించుమన్నా, మంచి అన్నది పెంచుమన్నా' అనే తెలుగు దేశభక్తి గీతాన్ని రచించిన గురజాడ అప్పారావు 163వ జయంతి వేడుకలు ఏర్పాట్లు చేశారు .మహాకవి గురజాడ వెంకట అప్పారావు యస్ .రాయవరం గ్రామంలోని 1862 సెప్టెంబర్ 21 తేదిన జన్మించారు.గురజాడ తెలుగు భాష కోసం ఎంతో కృషి చేస్తూ నాటికలు కథలు రచించారు .జన్మస్థలం యస్ .రాయవరం లో గత 50 సంవత్సరాల నుండి స్థానిక గురజాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జయంతి ,వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది .గ్రామస్తులు సహకారంతో జరుగుతున్న ఈ కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ ఉన్నప్పటికీ ఏ ప్రభుత్వం వచ్చినా నిర్వహించకపోవడంతో ఏమిటని పలువురు విమర్శిస్తున్నారు. తెలుగు జాతి కోసం కృషి చేసిన గురజాడకు ఆయన జన్మస్థలంలో అధికారిక కార్యక్రమం చేస్తే మరింతగా ఆయన జన్మస్థలం పూర్తిస్థాయిలో తెలుస్తాదని పలువురు అంటున్నారు.

సత్యనగర్ రోడ్డు ను తమ సొంత నిధులతో శుభ్రం చేయించిన నారాయణ రావు, రమణ

విశాలాంధ్ర - కశింకోట: నాయకుడు అంటే ప్రజలలో తిరగటమే కాదు ప్రజా సమస్యలను తనకు అవకాశం ఉన్నంతవరకు పరిష్కరించే వాడే నిజమైన నాయకత్వ లక్షణాలు ఉన్న లీడర్. అలాంటి యువ నాయకులు, కశింకోట సత్తెమ్మ కాలనీకి చెందిన,బీశెట్టి నారాయణరావు, ఏదూరి రమణ స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ , అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి భీమరశెట్టి రామకృష్ణ (రాంకీ) సూచనలతో కూటమి నాయకులు బిశెట్టి నారాయణరావు, ఏదూరి రమణ, గ్రామంలో గడప గడపకు తిరిగి గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆ సమయంలో గ్రామస్తులు వారు దృష్టికి ఒక సమస్యను తీసుకువెళ్లారు. సత్య నగర్ కాలనీలో ఎప్పటినుంచో రోడ్డు మొత్తం తుప్పలతో మునిగి పాములు రకరకాల పురుగులు రావడంతో ఇక్కడ గ్రామ ప్రజలందరూ కూడా ఇబ్బందులు పడడం జరుగుతుందని తెలిపారు. వెంటనే స్పందించిన కూటమి నాయకులు నారాయణరావు, రమణ తమ సొంతనిధులతో జెసిబి తో రోడ్డు ఇరువైపులా ఉన్న తుప్పలను తొలగించి ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది కలగకుండా శుభ్రం చేయించారు. ఈ రోడ్డు శుభ్రం చేయించడంతో, అభయాంజనేయ స్వామి గుడి దగ్గర నుండి అలాగే పసరమాలమ్మ తల్లి గుడి, అలాగే ఎల్లంశెట్టి వారి వీధి వరకు కూడా ప్రజలు రాకపోకలకు ఇబ్బంది ఉండదు అని తెలిపారు. కార్యక్రమంలో, శ్రీ సత్యమాంబ ఉత్సవ కమిటీ, మరియు గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ పిచికారి విధానంలో డ్రోన్ విప్లవం

విశాలాంధ్ర-యలమంచిలి) : ఎలమంచిలి మండలంలో రైతులు సంయుక్తంగా డ్రోన్ ద్వారా వరి పొలాలు నాటిన 30 నుంచి 40 రోజుల తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు సరఫరా చేసినటువంటి నానో యూరియా ఎరువు ద్రావణాన్ని డ్రోన్ ద్వారా పిచికారి చేసుటకు చాలా ఆసక్తిగా కనబరిచారు, జంపాపాలెం గ్రామం ఎలమంచిలి మండలంలో ఈరోజు కర్రి రమణ ఎల్లపు రమణారావు ఎల్లపుకోటి స్వతహాగా నాలుగున్నర ఎకరములలో నానో యూరియా వ్యవసాయ శాఖ ఎలమంచిలి వారి ఆధ్వర్యంలో డ్రోన్ పైలట్ మణికంఠ స్ప్రే చేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మోహన్ రావు మాట్లాడుతూ మండలంలో ఏ గ్రామంలోనైనా ఆసక్తి కనబరిచిన రైతులకు కూలీల కొరతను అధిగమించడానికి డ్రోన్ విప్లవాన్ని తీసుకురావడంలో రైతు సోదరులు వినియోగించుకోవాలని ఒక ఎకరానికి 10 లీటర్ల మందు ద్రావణం సరిపోతుందని ఏ గ్రామంలోనైనా 30 నుంచి 40 ఎకరాలు స్ప్రే చేసుకోవడానికి రైతులు ఆసక్తి చూపించిన ఎడల డ్రోన్ మీ పంట పొలాలకు వచ్చి నేనో యూరియా ఎరువులతో పాటు పురుగు మందులు కూడా పిచికారి చేయవచ్చునని మరియు కొన్నిచోట్ల యూరియా అధికంగా వాడిన పొలములలో దోమపోటు వచ్చే అవకాశం ఉంది కావున యూరియా వేసిన రైతులు తక్కువ మోతాదులో దఫ దఫాలుగా వేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పైలెట్ మనికంట అభ్యుదయ రైతులు కర్రి రమణ ఎల్లపు రమణారావు కోటి తదితర రైతులు పాల్గొన్నారు.

రెండో రోజు కొనసాగిన పెన్‌డౌన్

విశాలాంధ్ర-నక్కపల్లి : ఓటిపి విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ దస్తావేజు లేఖలు చేస్తున్న సమ్మె రెండో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా నక్కపల్లి సబ్ రిజిస్టార్ ఆఫీస్ దస్తావేజు లేఖర్ల సంఘం అధ్యక్షుడు దాతారం మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన సాఫ్ట్వేర్ వల్ల, ఓటిపి విధానం వల్ల కక్షిదారులు, ప్రజలు ఎంతో ఇబ్బందులకు లోనవుతున్నారని ఈ విధానం వల్ల దస్తావేజులు రిజిస్ట్రేషన్ ప్రక్రియకు జాప్యం జరుగుతోందని తక్షణం విధానాన్ని తొలగించి పాత విధానంలో రిజిస్ట్రేషన్ జరిగిస్తే మంచిదని అన్నారు. స్లాట్ ల సంఖ్య కూడా పెంచాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, ఉపాధ్యక్షురాలు పి. లోవరత్నం, గౌరవ సలహాదారు నవర వెంకటరమణ, కోశాధికారి కూరపాటి సూర్యనారాయణ. జాయింట్ సెక్రెటరీ రాంబాబు చౌదరి , సహాయ కార్యదర్శి గుతకాల నూకరాజు, బి.రాజు, వరహాలు, రేఖ వాసు, అనంతు, కుమారు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-పాయకరావుపేట : పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముందు వెళ్తున్న మోటార్ సైకిల్ ను ఢీకొని వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. నక్కపల్లి మండలం, ఉద్దండపురం గ్రామానికి చెందిన బొడ్డ దివాకర్ మోటార్ సైకిల్ పై వెళ్తూ, ముందు వెళ్తున్న మోటార్ సైకిల్ ను ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో దివాకర్ కిందపడి తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. ముందు మోటార్ సైకిల్ పై ఉన్న వ్యక్తికి, చిన్న పాపకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు సీఐ అప్పన్న తెలిపారు.

రెండవ రోజూ కొనసాగిన దస్తావేజు లేఖర్ల పెన్‌డౌన్

విశాలాంధ్ర-చోడవరం: రిజిస్ట్రేషన్ల వ్యవస్థలో ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రైమ్ కార్డ్ 2.0తో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చోడవరం దస్తావేజు లేఖరుల సంఘం అధ్యక్షుడు వడ్డాది రమేష్ అన్నారు. ఏపీ దస్తావేజులేఖర్ల సంఘం పిలుపు మేరకు చోడవరం సబ్ రిజిస్ట్రారు కార్యాలయం వద్ద రెండవ రోజైన శనివారం దస్తావేజులేఖర్ల సంఘం పెన్ డౌన్ చేపట్టి నిరసనలు తెలిపారు. ఈ మేరకు చోడవరం తాలూకా సంఘం అధ్యక్షుడు వడ్డాది రమేష్ మాట్లాడుతూ నూతన విధానంలో ఓటిపి ల వల్ల, డాక్యుమెంట్ సబ్మిట్ చేసిన తరువాత ఎడిట్ ఆప్షన్ లేకపోవడం వలన తరచూ పలు ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఈ ఓటీపీ విధానం వల్ల అనేక సైబర్ నేరాలు జరిగే అవకాశం వుందని, వినియోగదారులు భయపడుతున్నారని అన్నారు. ఈ సమస్యలను పరిష్కరించమని ప్రభుత్వాన్ని పలుమార్లు కోరినప్పటికీ ఫలితం దక్కలేదన్నారు. నెల్లూరు జిల్లా వ్యాప్తంగా ఈ నెల 15 తేదీ నుండి పెన్ డౌన్ కార్యక్రమం చేస్తుండగా ... వారికి మద్దతుగా ఏ.పి. రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో చోడవరం దస్తావేజు లేఖరుల సంఘం అధ్యక్షుడు వడ్డాది రమేష్, గౌరవాధ్యక్షులు సీతారామయ్య, వైస్ ప్రెసిడెంట్ బొబ్బిలి చంద్రశేఖర్, సెక్రటరీ శ్రీనివాసరావు. జాయింట్ సెక్రటరీ రామారావు, శ్రీనివాసరావు నారాయణరావు, వార్డు మెంబెర్ సంతోష్ , కామిరెడ్డి నాయుడు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ వ్యవస్థలో ప్రైమ్ కార్డు విధానాన్ని రద్దు చేయాలి

సబ్బవరం లో రెండోరోజు దస్తావేజులేఖర్లు పెన్‌డౌన్

విశాలాంధ్ర-సబ్బవరం: ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రైమ్ కార్ట్ 2.0తో అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నామని రాష్ట్ర దస్తావేజు లేఖర్ల సంఘం జాయింట్ సెక్రెటరీ శేఖరమంత్రి శ్రీనివాసరావు అన్నారు. ఏపీ దస్తావేజులేఖర్ల సంఘం పిలుపుమేరకు సబ్బవరం సబ్ రిజిస్ట్రారు కార్యాలయం వద్ద శనివారం స్థానిక దస్తావేజులేఖర్ల సంఘం రెండో రోజు పెన్ డౌన్ చేపట్టి నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన విధానంలో ఓటిపి ల వల్ల, డాక్యుమెంట్ సబ్మిట్ చేసిన తరువాత ఎడిట్ ఆప్షన్ లేకపోవడం వలన తరచూ పలు ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఈ ఓటీపీ విధానం వల్ల అనేక సైబర్ నేరాలు జరిగే అవకాశం వుందని, వినియోగదారులు భయపడుతున్నారని అన్నారు. ఈ సమస్యలను పరిష్కరించమని ప్రభుత్వాన్ని పలుమార్లు కోరినప్పటికీ ఫలితం దక్కలేదన్నారు. నెల్లూరు జిల్లా వ్యాప్తంగా ఈ నెల 15 తేదీ నుండి పెన్ డౌన్ కార్యక్రమం చేస్తుండగా... వారికి మద్దతుగా ఏ.పి. రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 'పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టామని తెలియజేశారు. ఈ కార్యక్రమం శ్రీ దుర్గ మాంబా దస్తావేజులేఖర్ల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు బిక్కవల్లి రామ్మూర్తి (రాంబాబు), అధ్యక్షులు వల్లభ జోస్యల సీతారామమూర్తి, ఉపాధ్యక్షులు జూరెడ్డి శ్రీరామమూర్తి, ప్రధాన కార్యదర్శి శేఖర మంత్రి శ్రీనివాసరావు పట్నాయక్, ఆర్గనైజింగ్ కార్యదర్శి దంతులూరి సురేష్ వర్మ, జాయింట్ సెక్రెటరీ నరవ రామచంద్ర రావు, కోశాధికారి గొంప శేఖర్, లీగల్ అడ్వైజర్ సత్యనారాయణ, (రమేష్), దస్తావేజు లేఖర్లు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం... శ్మశాన వాటికలో అంత్యక్రియలకు నీళ్లు కరువు

విశాలాంధ్ర-బుచ్చియ్యపేట: మండలంలో రాజాం గ్రామంలో స్మశాన వాటికలో ఉన్న తాగునీటి బోరు గత కొంతకాలంగా పనిచేయకపోవడంతో చుట్టుపక్కల పిచ్చి తుప్పలు పెరిగిపోయి బోరు నిర్వీర్యం అయిపోయే ప్రమాదం ఉందని ఈ బోరు పని చేయకపోవడం వలన గ్రామంలో ఎవరైనా చనిపోతే దహన సంస్కారాలకు, సాంప్రదాయ కార్యక్రమాలకు ఇబ్బంది గా ఉండడంతోపాటు చుట్టుపక్కల రైతుల పశువులకు మంచి నీరు కొరకు ఇదే బోరు పై ఆధారపడడంతో చుట్టుపక్కల ప్రాంతంలో ఎటువంటి బోరు లేకపోవడంతో దీనిపైనే ఆధారపడి ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నారని ఇకనైనా అధికారులు నిర్లక్ష్యం వీడి బోరును బాగుపరచాలని పంచాయతీ వార్డు నెంబరు ఆకుల నాగేశ్వరావు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

పురుగుల మందు తాగి మహిళా మృతి

విశాలాంధ్ర-కోటవురట్ల: భార్య భర్తల మధ్య జరిగిన గొడవ కు మనస్థాపం చెంది ఒక వివాహిత మృతి చెందారు. ఎస్సై రమేష్ అందించిన వివరాల ప్రకారం మండలంలో పాత గొట్టివాడ గ్రామ పంచాయతీ శివారు అనుకు గ్రామానికి చెందిన గమ్మెల సుందరి తన భర్త కామేష్ మధ్య జరిగిన చిన్న గొడవ వల్ల గమ్మెల సుందరి(29) ఈనెల 16న జీడి మామిడి తోటలకు ఉపయోగించే పురుగుల మందును తన ఇంటి వద్ద తాగి అపస్మారక స్థితిలో పడి ఉండడం స్థానికులు గమనించారు. వెంటనే ఆమెను కోటవురట్ల సిహెచ్సికి తరలించారు. అక్కడ ప్రాథమిక వైద్య సేవలు అందించారు. అనంతరం మెరుగైన వైద్యం అందించడానికి నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ కి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉండడంతో అదే రోజు విశాఖ కే జి హెచ్ కు తరలించారు. అక్కడ వైద్యం పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు ఎస్సై రమేష్ తెలిపారు. జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

తాటి కమ్మలే ప్లాట్ ఫారాలు..

మండలంలో తాగునీటి బోర్లు దుస్థితి

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట: అధికార,ప్రతిపక్ష పార్టీలు పోటా పోటీగా గడచిన వేసవిలో మండలంలోని అనేక చోట్ల త్రాగునీటి బోర్లు రిగ్గులు వేసి వాటికి హెడ్స్ బిగించి ప్లాట్ఫారాలు నిర్మించడంలో అలసత్వం ప్రదర్శించడంతో ఇటీవల పి.భీమవరం గ్రామంలో ఒకచోట త్రాగునీటి బోరు చుట్టు తాటి కమ్మలను ప్లాట్ఫారాలుగా వినియోగిస్తుంటే అటుగా వెళుతున్న నాయకులకు ఈ వింత కనబడలేదా అని పలువురు ఆశ్చర్యానికి గురవుతున్నారు. త్రాగునీటి బోరు చుట్టూ ప్లాట్‌ఫారమ్ నిర్మించడం అనేది పబ్లిక్ కుళాయిలు, చేతి పంపుల నుండి నీటిని తీయడానికి ఒక స్థిరమైన స్థలాన్ని అందించడంతో పాటు, ఉపరితల నీటి కాలుష్యం నుండి బోరు నీటిని రక్షించడానికి ఉపయోగపడుతుందని. ఈ ప్లాట్‌ఫారమ్ కట్టడం వల్ల నీటి సరఫరా ను మెరుగుపరచవచ్చు కాబట్టి త్రాగునీటి బోర్లకు ప్లాట్ఫారాలు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

డిఐజి గోపీనాథ్ జెట్టి

విశాలాంధ్ర-నర్సీపట్నం రూరల్ : మాదక ద్రవ్యాలను సమూలంగా నిర్మూలన ప్రధాన లక్ష్యమని విశాఖపట్నం డిఐజి గోపీనాథ్ జెట్టి పేర్కొన్నారు. నర్సీపట్నం లోని స్టార్ హెరామ్స్ లో సంకల్పం సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉత్తర ప్రదేశ్ ఏడిజిపి కె.సత్యనారాయణ , విశాఖ రేంజ్ డిఐజి గోపీనాథ్ జెట్టి , జిల్లా ఎస్పి తుహిన్ సిన్హా హాజరయ్యారు. ఈ సందర్భంగా విశాఖ డిఐజి గోపీనాథ్ జెట్టి మాట్లాడుతూ విశాఖపట్నం రేంజ్ లో గంజాయి నిర్మూలన ప్రధాన లక్ష్యంగా సంకల్పం కార్యక్రమాన్ని గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు గత 14 నెలలుగా నిర్వహిస్తున్నామని, ఇప్పటికే 20 వేల వరకు కార్యక్రమాలు నిర్వహించామని ఇందులో తొమ్మిది లక్షల మంది విద్యార్థులు పాల్గొనడం జరిగిందని తెలిపారు. విశాఖ రేంజ్ పరిధిలోని ఏడాది వ్యవధిలో గంజాయి అక్రమ రవాణా చేస్తున్న రెండు వేల 200 మందిని అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. మాదక ద్రవ్యాలు ,మానసిక ప్రభావిత పదార్థాల అక్రమ రవాణా నిరోధక చట్టం ద్వారా ఆరు నెలల్లో 85 మంది మీద పిఐటిఎన్డిపిఎస్ యాక్ట్ అమలు చేశామని తెలియజేశారు. 14 మందికి సంబంధించిన ఆర్థిక లావాదేవీలపై ఇప్పటికే 14 కోట్ల రూపాయల వరకు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. గంజాయి అక్రమ ు వా ణా కు సంబంధించి వివిధ రాష్ట్రాలకు చెందిన 50 గ్రూపుల్లో 25 గ్రూపులను గుర్తించడం జరిగిందని, వీరిని త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని తెలిపారు.గంజాయి అమ్మేవారిపై పోలీసు యంత్రాంగం నిరంతరం నిఘా పెట్టామని తెలిపారు. ఉత్తర ప్రదేశ్ ఏడిజిపి కె. సత్యనారాయణ మాట్లాడుతూ డ్రగ్స్ మాయలో పడి యువత వారి శక్తియుక్తులను వృధా చేసుకోవద్దని సూచించారు. యువత, విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. మాదక ద్రవ్యాలను అరికట్టడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం నర్సీపట్నం పోలీస్ స్టేషన్లో క్షుణ్ణంగా తనిఖీ చేసి పలు సూచనలు తెలియజేశారు. డి.ఎస్.పి శ్రీనివాసరావు , టౌన్ సిఐ గోవిందరావు , రూరల్ సీఐ రేవతమ్మ , ఎస్ఐలు పి రాజారావు , రమేష్ , తారకేశ్వరరావు , రామారావు, దామోదర్ నాయుడు , వైద్యులు , వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్ , విద్యార్థులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ రణభేరి కి ఉపాధ్యాయులు తరలిరావాలి

విశాలాంధ్ర-పాయకరావుపేట. ఆర్థిక విద్యారంగ సమస్యలపై ఈనెల 25వ తేదీన గుంటూరులో జరిగే యుటిఎఫ్ రణభేరి కార్యక్రమాన్ని వేలాది మంది ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని యుటిఎఫ్ జిల్లా కోశాధికారి జె.వి.ఎస్.పి.రాజేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి ప్రణాళిక ప్రకటించాలని, సమాంతర మీడియం కొనసాగించాలని, బోధ నేతర భారం తగ్గించాలని, 12వ పిఆర్సి కమిషనర్ ను నియమించాలని, 29 శాతం ఐ.ఆర్. ప్రకటించాలని, పెండింగ్ డీఏలను వెంటనే చెల్లించాలని, పదవీ విరమణ చెందిన ఉద్యోగులకు బకాయిలు చెల్లించాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధించాలని తదితర డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు బీవీ రమణ, కట్టా శ్రీరామచంద్రమూర్తి, కట్టా శ్రీను, కోడి నానాజీ, కె.ఎస్.ఆర్.కె. రాజు, డి.ఐజాక్, కే.వి.వి. రామారావు, వెలగా సూరిబాబు, ఎం రామలక్ష్మి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఖండివరంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్

విశాలాంధ్ర-చీడికాడ : మండలంలోని ఖండివరం గ్రామంలో శనివారం పంచాయతీ సెక్రెటరీ యం పద్మావతి ఆధ్వర్యంలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతామని ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలు గ్రామంలో తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని తమ ఆరోగ్యంన్ని కాపాడుకోవాలని అన్నారు ప్లాస్టిక్ వాడకం నివారణకు ప్రజలు తమకు సహకరించాలని కోరారు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు ఈ కార్యక్రమంలో సుంకరి శ్రీనివాసరావు షేక్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర-మునగపాక: మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్,ఆరోగ్య ఉప కేంద్రంలో స్వస్థ నారీ సశక్తి పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరం శనివారం నిర్వహించారు.చూచుకొండ పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ వై.రామకృష్ణ,స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ తరణి పాల్గొని మహిళలకు రక్తపోటు,మధుమేహం,నోరు,బ్రెస్ట్,గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు,తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు ఆడారి మంజు,గ్రామ సర్పంచ్ కృష్ణారావు,మాజీ సర్పంచ్ సూరిశెట్టి రాము,గ్రామ ఉప సర్పంచ్ కాండ్రేగుల జగన్,రామజోగినాయుడు,హెల్త్ సూపర్వైజర్లు,ఎంఎల్ హెచ్పిలు,ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు,అంగన్వాడీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి



విశాలాంధ్ర-పాయకరావుపేట : గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి జై ప్రకాష్ లోక్ నాయక్ అధికారులు ఆదేశించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మండలంలో పనిచేస్తున్న పలు శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, విద్య, వైద్యం ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండాలని, నేరాల నియంత్రణకు ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తదితర సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మహేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో దేవిడ్, పలు శాఖ అధికారులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

సర్పంచ్ లాలం లక్ష్మీ పైడికొండ

విశాలాంధ్ర-అచ్యుతాపురం : పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ లాలం లక్ష్మి పైడికొండ అన్నారు . ప్రతి మూడో శనివారం స్వర్ణాంధ్ర , స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా భోగాపురం గ్రామ సచివాలయం ఆవరణలో సర్పంచ్ , సచివాలయ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు . ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు . పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని , ప్లాస్టిక్ ను నిషేధించాలని , ప్లాస్టిక్ కవర్ స్థానంలో కాటన్ బ్యాగులు ఉపయోగించాలన్నారు .

విజయవాడకు భవాని భక్తులు పాదయాత్ర

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలంలోని పెనుగొల్లు గ్రామపంచాయతీ పరిధి కొత్త సోము దేవ పల్లి గ్రామం నుంచి విజయవాడ కనకదుర్గ ఆలయం కు భవాని భక్తులు పాదయాత్ర ప్రారంభించారు భీమరాజు బాబ్జి అన్నం శ్రీదేవి భీమరాజు చిరంజీవి గురుభవానిల ఆధ్వర్యంలో ఐదుగురు భక్తులు బయలుదేరారు పాదయాత్ర చేస్తూ విజయవాడ చేరుకొని అమ్మవారిని దర్శించుకుంటారని గురు భవానీలు తెలిపారు.

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర నక్కపల్లి : మండలంలో శనివారం ఉప్మా గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను నక్కపల్లి పిఎసిఎస్ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొప్పిశెట్టి బుజ్జి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల కోసం నిరంతరం పనిచేస్తుందని ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాల అమలు చేసిందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు కొప్పిశెట్టి కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

సిరికి నారాయణ మూర్తి S/o దేముడు కలిగొట్ల విలేజ్, దేవరాపల్లి మండలం **17-09-2025**నాడు విశాఖపట్నం నుంచి దేవరపల్లి **12డి** బస్సులో వచ్చేటప్పుడు నా బ్యాగ్ మిస్అయింది. పోయిన బ్యాగు లో నా పాస్పోర్ట్ ఉంది. మరియు నా ముఖ్యమైన పేపర్స్ ఉన్నాయి. ఎవరికైనా దొరికినయెడల కింది నెంబర్లకు తెలియజేయగలరు.

9052908070, 9912367889

విశాలాంధ్ర
పేజి 2
అనకాపల్లి
ఆదివారం 21, సెప్టెంబర్ 2025

డీసీసీబీలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర

విశాలాంధ్ర-చోడవరం: స్థానిక డిసిసిబి బ్రాంచి పరిధిలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పర్సన్ ఇంచార్జి కోన తాతారావు, సి.ఈ.ఓ. డి.వి.ఎస్. వర్మ స్వర్ణ ఆంధ్రా - స్వచ ఆంధ్రా కార్యక్రమం లో భాగంగా శనివారం చోడవరం బ్రాంచ్ పరిశుభ్రతను పరిశీలించి, మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చోడవరం బ్రాంచ్ 170 కోట్లు టర్నోవర్ చేరుకున్న సందర్భం గా మేనేజర్ కె. శ్రావణ్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ జి.రవితేజ లను సిబ్బందిని అభినందించారు. రైతులకు ఎంతో ఉపయోగ పడే పంట రుణాలు, దీర్ఘకాలిక ఇతర రుణాలను రైతాంగానికి అవసరమైన మేర పంపిణీ చేస్తున్నందుకు అభినందించారు. 2026 మార్చికి బ్రాంచ్ టర్నోవర్ 200 కోట్లు చేరుకోవడానికి దిశా నిర్దేశం చేశారు. అనంతరం చోడవరంలో ప్రసిద్ధి చెందిన స్వయంభూ వినాయకుడిని వారు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో చోడవరం పిఎసిఎస్ అధ్యక్షుడు గూనూరు మూలు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం : ఎంపీడీవో శివప్రసాద్

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట: స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని మండల ఎంపీడీవో శివప్రసాద్ ఆధ్వర్యంలో అధికారులు అట్టహాసంగా నిర్వహించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు,డ్వాక్రా సంఘాల మహిళలు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు, దేశంలోనే అత్యంత పరిశుభ్రత కలిగిన రాష్ట్రంగా మన రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపుమేరకు ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని చేపడుతున్నామని గ్రామాలలో ప్లాస్టిక్ వినియోగాన్ని నిర్మూలించాలని, ప్రజలందరూ భాగస్వాములై పారిశుధ్యాన్ని మెరుగుపరచుకోవాలని ఎంపీడీవో శివప్రసాద్ తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి మానవహారంగా ఏర్పడి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహసిల్దార్ ఎం.లక్ష్మి, ఎంపీపీ దాకవరపు నాగేశ్వరి దేవి, స్పెషలాఫీసర్ గోపాల్ రాజు, ఏపీవో వరహాల బాబు, ఏపీఎం రాజబాబు తో పాటు పలువురు అధికారులు ,నాయకులు పాల్గొన్నారు.

సవరించిన 13 గంటల పని విధానం రద్దు చేయాలి

సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గనిశెట్టి డిమాండ్

విశాలాంధ్ర-పరవాడ: రాష్ట్ర శాసనసభలో సవరించిన 13 పని విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఫార్మా సిటీలో శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గనిశెట్టి మాట్లాడుతూ పని గంటల విధానంలో ప్రభుత్వం 8 గంటల నుండి 13 గంటలు పెంచుతూ రాత్రి సమయంలో మహిళలతో పని చేయించేందుకు రాష్ట్ర శాసనసభలో కార్మిక చట్టాలను సవరించిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కార్మికుల సంక్షేమమే మాధ్యేయమని అధికారంలోకి వచ్చి నేడు స్పీడ్ అఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో పెట్టుబడుదారులకు కార్మికుల శ్రమను దోచిపెట్టేందుకు చట్టాలను మారుస్తుందని మండిపడ్డారు. ఫ్యాక్టరీల చట్టం 1948 సవరణ చేసి సభ ఆమోదం తెలిపిందని కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినం చట్టాలను నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తుంగలోకి తొక్కి కార్మికులను మరింత దోపిడీ చేసే విధంగా చట్టాలను సవరించడం దుర్మార్గం అన్నారు.

వెంటనే 13గంటల పని విధానం పెంపు, మహిళలకు రాత్రి డ్యూటీలు రద్దు చేయాలని లేదంటే కార్మికులను పెద్ద ఎత్తున సమీకరించి ప్రజా పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. 1926లో ట్రేడ్ యూనియన్ చట్టం ఏర్పడిందని, కార్మిక హక్కులను హరించాలని ప్రయత్నిస్తే కూటమి ప్రభుత్వానికి కార్మిక వర్గం తీవ్ర గుణపాఠం చెప్తారని గని శెట్టి హెచ్చరించారు. బ్రిటిష్ పాలకుల కంటే ఘోరంగా కార్మికులకు ఉన్న హక్కులను యాజమాన్యాలకు తాకట్టు పెట్టాలనే ప్రయత్నాలను ప్రభుత్వాలు ఉపసంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు .

ఆరోగ్య మహిళతో - ఆరోగ్య కుటుంబం

వైద్యాధికారిణి సంజన

విశాలాంధ్ర-వేపాడ: ప్రస్తుత మానవాళి జీవన శైలిలో ఆరోగ్య వంతమైన మహిళతోనే ఆరోగ్యవంతమైన కుటుంబాలు తయారవుతాయని వేపాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి ఏ.సంజనా అన్నారు.మండలంలోని ఆతవ గ్రామంలో శనివారం స్వస్థ్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మెగా వైద్య శిబిరం నిర్వహించి 46 మంది రోగులకు బీపీ,షుగర్, హెచ్.బి వైద్య పరీక్షలు నిర్వహించి చిన్న చిన్న వ్యాధులకు చికిత్సలు చేసి ఉచితంగా మందుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచి గొంప వేమన రాము, చేతుల మీదుగా వైద్య శిబిరం ప్రారంభించగా హెూమియోపతి ఆయుర్వేదం వైద్యులు డాక్టర్ ఎం.శిరీష,డాక్టర్ పి.గగన సింధు, కాంపౌండర్ ఎం.ప్రభాకర్ రావు పి హెచ్ సి సిబ్బంది సూపర్వైజర్లు, ఏఎన్ఎం,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర-యస్ .రాయవరం : మండలంలోని పలు గ్రామాల్లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఎస్ .రాయవరం పంచాయతీ వద్ద డిప్యూటీ ఎంపీడీవో బంగారు సత్యనారాయణ, గుడివాడ పంచాయతీ వద్ద సర్పంచ్ దూళి శీను బాబు, మాజీ సర్పంచ్ ఎన్. వెంకటరాజు మొక్కలు నాటడం జరిగింది .అలాగే ప్రభుత్వ కార్యాలయంలో శుభ్రం చేసి చెత్తాచెదారం తొలగించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణులను దూషించిన బాపట్ల ఎమ్మెల్యే

వెంటనే క్షమాపణ చెప్పాలి : రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుర్గారావు

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: బాపట్ల శాసన సభ్యులు నరేంద్ర వర్మ మెడికల్ కాలేజీ పరిశీలన సందర్భంగా నాయీ బ్రాహ్మణ కులాన్ని అవమానించిన ఘటనను నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టీ.వి. దుర్గారావు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతిసారీ నాయీ బ్రాహ్మణులను కులం పేరుతో అవమానించడం, ఆ తరువాత క్షమాపణ చెప్పడం నేతలకు అలవాటైపోయిందని విమర్శించారు. ఇటువంటి వ్యాఖ్యలు సమాజంలో విభేదాలు రేకెత్తించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎంఎల్ఏ నరేంద్ర వర్మ బేషరతుగా వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నాయీ బ్రాహ్మణుల గౌరవాన్ని కించపరచే ప్రయత్నాలను ఇకపై సహించబోమని దుర్గారావు స్పష్టం చేశారు.

సమాజ శ్రేయస్సుకు గ్రంథాలయాలు ఎంతో దోహదం

విశాలాంధ్ర-గొలుగొండ: విశాఖపట్నం డిఐజి గోపీనాథ్ జెట్టి శనివారం గొలుగొండ మండలం కృష్ణా దేవి పేట లో అల్లూరి సీతారామరాజు మైత్రి గ్రంథాలయం ఆధ్వర్యంలో విశ్రాంత ఉపాధ్యాయులు ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డి ఐ జి గోపీనాథ్ జెట్టి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో ఇలాంటి బహుత్రమైన కార్యక్రమాలు నిర్వహించడం సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. అలాగే అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని యువతకు పిలుపునిచ్చారు. ఒకే గ్రామం నుండి ఎనిమిది మంది డిఎస్సీలో ఉద్యోగాలు సాధించడానికి గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడ్డాయని అన్నారు . అనంతరం అనకాపల్లి ఎస్పీ తుహిన్ సింహ మాట్లాడుతూ అల్లూరి గ్రంథాలయం స్ఫూర్తితో జిల్లా వ్యాప్తంగా గ్రంథాలయాలు పోలీసులు ఉపాధ్యాయులు సహకారంతో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. విశాఖపట్నం విద్యాశాఖ రీజనల్ డైరెక్టర్ విజయ్ భాస్కర్ ప్రసంగిస్తూ గ్రంథాలయాలు స్వతంత్ర ఉద్యమానికి పూర్తిగా నిలిచాయని గుర్తు చేశారు. ముందుగా గ్రంథాలయం రీడింగ్ భవనాన్ని, ప్రారంభించి అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం విశ్రాంతి ఉపాధ్యాయులను డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులను ఘనంగా డి ఐ జి, జిల్లా ఎస్పీ చేతుల మీదుగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం డిఎస్పి శ్రీనివాసరావు, రూరల్ సిఐ రేవతమ్మ, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, సర్పంచ్ లోచల సుజాత, కసింకోట సిఐ అల్లు స్వామి నాయుడు, ఇంటెలిజెన్స్ సీఐ సోమశేఖర్, ఎస్ఐలు రామారావు, తారకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వాడ్రాపల్లిలో ముగిసిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు

విశాలాంధ్ర -మునగపాక: మండలంలో వాడ్రాపల్లి గ్రామం పెద్ద రామాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార ఆధ్యాత్మిక సంస్కృతి కార్యక్రమాలు ఐదు రోజులు పాటు ఘనంగా నిర్వహించారు.భజన కార్యక్రమాలు,అన్నమాచార్య కీర్తనలు,పూజలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.మహిళలతో కుంకుమ పూజలు చేయించారు.విశాఖ జిల్లా టీటీడీ ప్రోగ్రాం అసిస్టెంట్ సత్యనారాయణ పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మళ్ల వరహా నర్సింగరావు,గ్రామ సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు,పెతకంశెట్టి రామ జోగినాయుడు,కోయిలాడ దశావతారం,మళ్ల శేషు,మళ్ల కనుమ నాయుడు,కొణతాల శివరామకృష్ణ,మళ్ళ అప్పలనాయుడు,కాండ్రేగుల శ్రీను,పెతకం శెట్టి లీలా భాస్కర్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాంపురంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర-పాయకరావుపేట : మండలంలోని శ్రీరాంపురం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి వై.సత్యనారాయణ ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటారు. సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

సముద్ర తీరంలో స్వచ్ఛత దినోత్సవం

విశాలాంధ్ర-పాయకరావుపేట : ప్రపంచ సముద్ర స్వచ్ఛ భారత్ దినోత్సవం సందర్భంగా భారతీయ విద్యా కేంద్రం ఆదరణలో మండలంలోని గజపతి నగరం, వెంకటనగరం, తదితర సముద్ర తీర ప్రాంతాల్లో స్వచ్ఛత దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సముద్రం తీరంలో ఉన్న ప్లాస్టిక్, చెత్తను సేకరించి తొలగించి వేశారు. ఈ కార్యక్రమంలో మేడిశెట్టి రామ గోవిందు, కట్టా వీరబాబు, మేడిశెట్టి దివాణం, రమణ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-పాయకరావుపేట: డొక్కా సీతమ్మ ఫ్రెండ్లీ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో మండలంలోని పెదరామభద్రపురం సమీపంలో ఉన్న సాయి అన్నపూర్ణ సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో వృద్ధులకు కలిగట్ల మంగ జ్ఞాపకార్థం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలిగట్ల విజయ్ కుమార్, కర్రి నాని, రోకళ్ళ వెంకన్న, మేడిశెట్టి వీరబాబు, మేడిశెట్టి చక్రయ్య, మేడిశెట్టి రమ్య గౌరి, మేడిశెట్టి ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ..

గంజాయి అక్రమ రవాణా, మత్తు పదార్థాల వినియోగంపై ప్రత్యేక నిఘా కొనసాగించాలి

నర్సీపట్నం రూరల్ సర్కిల్ పరిశీలన

విశాఖ రంజ్ డీఐజీ శ్రీ గోపీనాథ్ జట్టి



విశాలాంధ్ర-నర్సీపట్నం: వార్షిక తనిఖీల్లో భాగంగా విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, ఐపీఎస్ శనివారం అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తో కలిసి నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ను సందర్శించారు. ఈ సందర్భంగా డీఐజీ కి ఎస్పీ తుహిన్ సిన్హా లకు, సబ్ డివిజన్ డీఎస్పీ పి.శ్రీనివాసరావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.రేవతమ్మ పూలమొక్కలు అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం గౌరవ వందనం స్వీకరించిన డీఐజీ పోలీస్ స్టేషన్ రికార్డులు, దర్యాప్తు విధానాలు, స్టేషన్ పరిసరాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణా మరియు మత్తు పదార్థాలు వాడేవారి పై కఠిన నిఘా కొనసాగించాలని సూచించారు. గంజాయి రవాణా మార్గాలపై ఆకస్మిక తనిఖీలు జరపాలని, మత్తు పదార్థాలు వాడేవారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు డీ-అడిక్షన్ సెంటర్లకు ప్రోత్సహించాలన్నారు. రౌడీషీటర్లు, చెడు నడత కలిగిన వారిపై తరచూ కౌన్సిలింగ్ నిర్వహించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనరాదని హెచ్చరికలు జారీ చేయాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కల్పించి, ప్రజలు బ్యాంకు వివరాలు, వ్యక్తిగత సమాచారం పంచుకోకుండా జాగ్రత్త పడేలా చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ కఠినంగా అమలు చేయాలని సూచించారు.మహిళా రక్షణ చట్టాలు, ఫోక్సో ఆక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ అంశాలపై అవగాహన కల్పించి, ప్రతి మహిళకు రక్షణ కల్పించడంలో పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. శక్తి యాప్ ప్రాముఖ్యతను ప్రజలకు వివరించి, దాని వినియోగంపై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు.నేరాల నివారణ, నేరస్తుల గుర్తింపు, ట్రాఫిక్ నియంత్రణలో సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసి వాటిని ఏర్పాటు చేసుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం సిబ్బందితో సమావేశమైన డీఐజీ గారు, నిబద్ధత, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని, ప్రజలతో సత్సంబంధాలు కలిగి నేర నిరోధక చర్యల్లో చురుకుగా ఉండాలని సూచించారు. సిబ్బంది సమస్యలను ప్రత్యక్షంగా విని, పరిష్కారానికి హామీ ఇచ్చారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.రేవతమ్మ, ఎస్సై పి.రాజారావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



తగిన సమయంలో చికిత్స చేయించుకుంటే క్యాన్సర్ వ్యాధిని నయంచేయవచ్చు

విశాలాంధ్ర-చీడికాడ: తగిన సమయంలో చికిత్స చేయించుకుంటే క్యాన్సర్ వ్యాధిని నయం చేయవచ్చునని చీడికాడ వైద్యాధికారి మురళీకృష్ణ అన్నారు స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ వారోత్సవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఖండివరం గ్రామంలో శనివారం క్యాన్సర్ బీపీ షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు రొమ్ము గర్భాశయ క్యాన్సర్లు బీపీ షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులపై 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు పరీక్షలు చేయించుకోవాలన్నారు ప్రభుత్వ ఆసుపత్రులలో క్యాన్సర్ పరీక్షలు చేసి అనుమానుతులను ఆశ వర్కర్ల ద్వారా కేజీహెచ్ కు తరలిస్తామన్నారు క్యాన్సర్ సోకితే చనిపోతారన్న అపోహలు వద్దన్నారు మూడు స్టేజిల వరకు క్యాన్సర్ ను పూర్తిగా నయం చేయవచ్చు అన్నారు బరువు తగ్గడం నీరసం అన్నం తినకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే తక్షణమే తగు పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు ఎటువంటి లక్షణాలు లేకపోయినా ముందుగా పరీక్షలు చేయించుకుని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ఫాస్ట్ ఫుడ్ తిండ్లు మద్యపానం ధూమపానం వంటి వాటికి దూరంగా ఉండాలని కోరారు గర్భిణీలు చిన్నపిల్లలు తప్పనిసరిగా వ్యాక్సిన్లు వేయించుకోవాలన్నారు మాజీ ఎంపీపీ కుచ్చు కళావతి మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నదని గ్రామంలో ముందస్తు చర్యగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అయను కోరారు ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలనాయుడు సిబ్బంది ఈశ్వరమ్మ సంధ్య భవాని సత్యవతి దివ్య వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సహకార బ్యాంకుల సేవలు వినియోగించుకోవాలి

ఉమ్మడి విశాఖ జిల్లా డిసిసిబి చైర్మన్ కోనతాతారావు

విశాలాంధ్ర-సబ్బవరం: సహకార బ్యాంకుల సేవలను రైతులు, వ్యాపారులు, ప్రజలు సద్వినియోగం చేసుకుని ఆర్థి కంగా అభివృద్ధి చెందాలని ఉమ్మడి విశాఖ జిల్లా డిసిసిబి చైర్మన్ కోన తాతరావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక శ్రీ దుర్గాంబ పిఏసిఎస్ సొసైటీని శనివారం ఆయన సందర్శించారు.పిఏసిఎస్ చైర్మన్ గండి దేముడు బాబు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సహకార సంఘాల బ్యాంకుల బలోపేతానికి, స్వయం సహాయక సంఘాల ఆర్థికాభివృద్ధికి తాను కృషి చేస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పారదర్శకతను పెంపొందించేందుకు వీలుగా జిల్లాలోని అన్ని సహకార బ్యాంకు శాఖలను శతశాతం కంప్యూటరీకరణ పూర్తి చేసుకుంటున్నా మన్నారు. కంప్యూటరీకరణ పూర్తయిన తర్వాత ప్రజలకు ప్రధానంగా రైతాంగానికి ఆన్లైన్ సేవలు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. జిల్లాలోని 232 ప్రాథమిక వ్యవసాయశాఖ పరపతి సంఘాలనూ కంప్యూటరీకరణ పూర్తి చేశామని వివరిం చారు. దీనివల్ల అవినీతికి ఆస్కారం లేని సేవలు అందుబాటులోకి రానున్నాయని వివరించారు. సహకార రంగంలో రైతులకు ఎన్నో ప్రయోజనాలను చేకూర్చడం, సమగ్ర రుణ ప్రణాళిలను అమలు చేస్తున్నామని తెలిపారు. అనంతరం డిసిసిబి చైర్మన్ కొన తాతారావు ను పిఎసిఎస్ చైర్మన్ గండి దేముడు బాబు,డైరెక్టర్లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంకు సీఈఓ డి. వి. ఎస్ వర్మ, శ్రీ దుర్గాంబ పిఎసిఎస్ డైరెక్టర్లు పల్లా తాతారావు, బొబ్బర కన్నారావు, టిడిపి సీనియర్ నేత భరిణికాన సాయినాధరావు (బాబురావు) మండలా టిడిపి పార్టీ అధ్యక్షుడు గండి ముత్యాలనాయుడు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ బొండా సత్యారావు, ఆర్ఇసిఎస్ మాజీ చైర్మన్ కోటాన అప్పారావు, మండల పార్టీ కార్యదర్శి కోరాడ శ్రీనివాసరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కే.కృష్ణంరాజు, బోండా కళ్యాణ్ ,కరణం రామునాయుడు, బలిరెడ్డి అప్పారావు, సాలాపు సూరిబాబు,ఎం అక్కుబాబు, స్థానిక పిఎ సిఎస్ సీఈవో గొంప రమణ, కూటమి నేతలు, సొసైటీ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

ఘనంగా మదర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వి. సత్య గంగరాజు జన్మదిన వేడుకలు.

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని స్థానిక మదర్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో మధర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వేదూరి సత్యగంగరాజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెందుర్తి నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గండి రవికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ సేవయే మాధవ సేవ సామాజిక సేవ పరమావిధిగా భావించి ఈ ప్రాంత పేద ప్రజలు అందరుకూ సేవ చేస్తున్నా ఇలాంటి వారికి ఆ భగవంతుడు ఆయు ఆరోగ్యాలు ఆర్థికంగా బాగుండడానికి శక్తినివ్వాలని ఆశీర్వదించారు. అనంతరం మదర్ చారిటీబుల్ ట్రస్ట్ ద్వారా సుమారు 50 మందికి బ్యాంకు అఫ్ ఇండియా వారి సహాయ సహకారాలతో జీరో అకౌంట్స్ ఓపెన్ చేసి లైఫ్ ఇన్సూరెన్స్ బాండ్స్ ను అందజేశారు. ఆయనతో సబ్బవరం మేజర్ పంచాయతీ సర్పంచ్ ధిడ్డం ప్రసాద్, వైస్సార్సీపీ మండల పార్టీ అధ్యక్షులు కర్రి బాబు, మాజీ ఉప సర్పంచ్ ధనిమిరెడ్డి శ్రీనివాసరావు , వైస్సార్సీపీ నాయకులు యడ్ల నాయుడు , సిరపరపు వాసు , పైల రామునాయుడు , ట్రస్ట్ బోర్డు సభ్యులు ప్రజలు పాల్గొన్నారు .

సమన్వయంతో పనిచేస్తే ప్రగతి సాధ్యం

విశాలాంధ్ర -కోటవురట్ల: అధికారులంతా సమన్వయంతో పని చేస్తే ప్రభుత్వ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయగలమని మండల ప్రత్యేక అధికారిని శోభారాణి అన్నారు. శనివారం మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ శాఖల ద్వారా చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో పురోగతి కనిపించాలని అధికారులకు ఆదేశించారు. పాడి పశువుల పెంపకం, వ్యవసాయం, ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకం గృహ నిర్మాణం వంటి పథకాల అమలులో అర్హులను గుర్తించి వారిని ప్రోత్సహించాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత, మంచి నీటి ట్యాంకల నిర్వహణ, తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా సంపద కేంద్రాలకు తరలించి అక్కడ వర్మి కంపోస్టు తయారుచేసి రైతులకు క్రయ విక్రయాలు చేపట్టడం ద్వారా పంచాయతీలకు ఆదాయం వస్తుందన్నారు. అధికారులంతా బాధ్యతగా సమన్వయంతో పని చేసినట్లయితే ప్రతి శాఖలోని నిర్దేశించిన ప్రగతినీ సాధించగలమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, డిప్యూటీ ఎంపీడీవో కూర్మారావు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న మత్స్యకారుల నిరసన



విశాలాంధ్ర-నక్కపల్లి: బల్క్ డ్రగ్స్ పార్క్ వ్యతిరేకంగా రాజయ్యపేట గ్రామానికి చెందిన మత్స్యకారులు నిరసన ఏడో రోజు చేరింది. ఈ సందర్భంగా జాతీయ మత్స్యకార సంఘం ఏపీ స్టేట్ అధ్యక్షులు మోస అప్పలరాజు మాట్లాడుతూ బల్క్ డ్రగ్స్ పార్క్ రావడం వల్ల చుట్టుపక్కల ఉన్న మత్స్యకారులకు తీరని నష్టం కలుగుతుందని అనేక అనారోగ్య సమస్యలకు కారణమవుతుందని అన్నారు. తినడానికి తిండి దొరక్క వలసల బారిన పడ్డ మత్స్యకారుల కోసం ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు. మత్స్యకారు గ్రామాలన్నీ రాజయ్యపేట గ్రామ మత్సకారుల సహకరించాలని పోరాటంలో పాల్గొనాలని రాష్ట్ర మత్స్యకారులకు పిలుపునిచ్చారు. బల్క్ డ్రగ్స్ పార్క్ పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని మత్స్యకారులకు న్యాయం జరిగే వరకూ ఏ పోరాటానికైనా సిద్ధమని ఆయన తెలిపారు. రాజయ్యపేట పరిసర గ్రామాల మత్స్యకారుల వెంట జాతీయ మత్యకార సంఘం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ విషయమై ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నటువంటి మత్స్యకార సంఘాలకు మత్స్యకార ప్రజలకు తెలియపరిచి రాష్ట్రంలో ఉన్నటువంటి మత్స్యకారులందరినీ ఈ ఉద్యమంలో పాల్గొనే విధంగా జాతీయ మత్యకార సంఘం రాష్ట్ర కమిటీ బాధ్యత తీసుకుంటుందన్నారు.

మోకాళ్ళ పై కూర్చుని నిరసన

నక్కపల్లి మండలం, రాజయ్య పేట గ్రామంలో బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు కు వ్యతిరేకంగా గత ఏడు రోజులుగా కొనసాగు తున్నది శనివారం మోకాళ్ళ పై కూర్చుని నిరసన తెలిపారు.



ఈ సందర్భంగా నాయకులు, మత్స్యకారులు మాట్లాడుతూ,ఈ పోరాటం మా జీవితాలు, మత్స్యకారులు,ఈ ప్రాంత ప్రజలు భావి తరాల భవిష్యత్తు కోసం జరుగుతున్న పోరాటం అని అందుకు ప్రభుత్వం స్పందించి బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు రద్దు చేస్తామని ప్రకటించే వరకు పోరాటం చేస్తామని ప్రకటించారు. ఇప్పటికే ఈవిధమైన బాల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేసిన ప్రాంతంలో పర్యావరణం పాడైపోయిన వాస్తవాలు గుర్తించాలి, అనకాపల్లి జిల్లా,పరవాడ, అచ్చుతాపురం, రాంబిల్లి మండలాల్లో అనేక గ్రామాలు పర్యావరణం పూర్తి గా పాడైపోయి మత్స్యకారులు ఉపాధి కోల్పోయి , ప్రజలు అనారోగ్యాల భారిన పడి చావలేక, బ్రతకలేక బ్రతుకుతున్నారని తెలిపారు, అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు సముద్రతీరాన్ని డంపింగ్ యార్డ్ గా మార్చి మత్స్యకారుల జీవితాలను నాశనం చేస్తున్నారని తెలిపారు, దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ దీనిని ఇంక కొనసాగనీయమని తెలిపారు మా ప్రాణాలు, ఉపాధి ని దెబ్బ తీసే బల్క్ డ్రగ్స్ పార్క్ రద్దు చేసే వరకు పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, నాయకులు పి.తాతీలు,జీ.సోమేశ్వరరావు, ఎం.మహేష్ బాబు,పి.స్వామి, డి.నానాజీ,గురన్న, బుజ్జి, సోమేష్, బాపూజీ తదితరులు పాల్గొన్నారు.

పని గంటల పెంపు విధానం రద్దు చేయాలి



విశాలాంధ్ర -అచ్యుతాపురం: పని గంటల పెంపు పద్ధతిని వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియూ జిల్లా కార్యదర్శి ఆర్ రాము , మండల కన్వీనర్ కె సోము నాయుడు అన్నారు . శనివారం మండల కేంద్రమైన అచ్చుతాపురం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికార%శీ%లోకి రాకముందు కార్మికుల సంక్షేమమే మా ధ్యేయమని అధికారంలోకి వచ్చి నేడు స్పీడ్ అఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో పెట్టుబడుదారులకు అనుకూలంగా కార్మిక చట్టాలను మారుస్తుందని ఆరోపించారు . ఫ్యాక్టరీలు చట్టం 1948 సవరణ చేసి , కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినం చట్టాలను నేడు తుంగలోకి తొక్కి కార్మికులను మరింత దోపిడీ చేసే విధంగా చట్టాలను సవరించడం దుర్మార్గమన్నారు . వెంటనే 13 గంటల పని విధానం పెంపు , మహిళలకు రాత్రి డ్యూటీలు రద్దు చేయాలని లేదంటే కార్మికులను పెద్ద ఎత్తున సమీకరించి ప్రజా పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కర్రి నాయుడు , నాగేశ్వరరావు , పార్వతీ నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

శత శాతం ఉత్తీర్ణత సాధించాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి ఎం. వినోద్ బాబు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న పరీక్షల పనితీరును పరిశీలించారు. శత శాతం ఉత్తీర్ణత సాధించి ఐఐటీ, నీట్ లలో ర్యాంకులు సాధించేందుకు విద్యార్థులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శైలజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బోధనలో నైపుణ్యం సాధించాలి

కాంప్లెక్స్ చైర్మన్ వి.బాలాజీ

విశాలాంధ్ర -నక్కపల్లి: మండలంలో శనివారం నక్కపల్లి, వేంపాడు,చినదొడ్డిగల్లు, గొడిచర్ల హైస్కూల్ కేంద్రాలుగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించారు. శనివారం చినదొడ్డిగల్లు హైస్కూల్ లో నిర్వహించిన ఈ తరగతులను మండలవిద్యాశాఖాధికారి2 రుత్తల నాగన్నదొర పరిశీలించి సూచనలను అందించారు.ఈ సందర్భంగా కాంప్లెక్స్ చైర్మన్ మాట్లాడుతూ తరగతి గదిలో మెరుగైనబోధన అందించాలంటే ప్రతీ ఉపాధ్యాయుడు తప్పనిసరిగా ఈ శిక్షణాతరగతులలో నేర్చుకున్న అంశాలపై అవగాహన కల్పించుకోవాలన్నారు. ప్రతీ విద్యార్థీ పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని, ఏ తరగతిలో ఎంతమంది ఏయే గ్రేడులలో ఉన్నారో,వారికి అందిస్తున్న శిక్షణ తో ఉపాధ్యాయుడు విధిగా రికార్డు నమోదుచేయాలన్నారు.ఈ ఏడాది పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న మార్పులను అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో పెదబోదుగల్లం హైస్కూల్ హెచ్.ఎమ్.ఎస్. జయశ్రీ, రమణయ్యపేట హెచ్.ఎమ్. చినతల్లి , సి.ఆర్.పీ లు శేఖర్,అప్పారావు,జ్యోతి, దేవి, గంగేశ్వరరావు కాంప్లెక్స్ పరిధిలో ప్రాథమిక. ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.